# భారత సర్వోన్నత న్యాయస్థానం నివేదికలు

## కాశీనాథ్ శంకరప్ప వానీ

## వర్సెస్

## న్యూ అకోట్ కాటన్ జిన్నింగ్ కంపెనీ

**సమానమైన అనులేఖనాలు:** 1958 ఏ ఐ ఆర్ 437, 1958 యస్ సి ఆర్ 1331

(బెంచ్: గౌరవ న్యాయమూర్తులు: భగవతి,యల్ . కపూర్, మరుయు గజేంద్రగడ్కర్)

*కాలపరిమితి -- జమ పత్రం పై దావా -- ఋణ బాధ్యత యొక్క రసీదు -సాక్ష్యం--కంపెనీల రిజిస్ట్రార్ నుండి పొందిన ఆస్తులు అప్పులపట్టిక [బ్యాలెన్స్ షీట్ ] -- సాక్ష్యార్హత [అడ్మిసిబిలిటీ ]- ప్రామాణికత మరియు ఖచ్చితత్వం యొక్క చట్టం ఉద్దేశించిన ఊహ -కమర్షియల్ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ యాక్ట్ (1939 సంవత్సరపు 30 వ చట్టం ), సెక్షన్ . 3(బి) .*

అప్పీలుదారు వివిధ మొత్తాలను ప్రతివాదికి అడ్వాన్ు0గా ఇచ్చాడు దానికి బదులుగా ప్రతివాది ఆగస్టు 1, 1939 నుండి జూలై 31, 1940 వరకు 12 నెలల పాటు జమ [డిపాజిట్ ] రసీదుని అందచేశాడు – మే 17, 1941న మొత్తాన్ని, వడ్డీ మొత్తాన్ని డిమాండ్ చేసినప్పుడు చెల్లించాల్సి వచ్చిందనే ఆరోపణపై రికవరీ చేయండి అని మరియు దావా కాల పరిమితి మే 17, 1944న ముగిసిపోయింది కానీ, ఆ తర్వాత కోర్టు తిరిగి తెరిచే రోజున అనగా జూన్ 16, 1944న అప్పీలుదారు దావా దాఖలు చేయటమైనది.

మే 2, 1941న డైరెక్టర్ల బోర్డు ఆమోదించిన తీర్మానం [రిజల్యూషన్]లో మరియు అక్టోబరు 10, 1941 నాటి 1940-41 సంవత్సరానికి సంబంధించిన ప్రతివాది యొక్క ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్ ] లో కూడా అప్పీలుదారు తన రుణం యొక్క రసీదులపై ఆధారపడటమైనది .

జులై 31, 1941న జమ [డిపాజిట్ ] రసీదు కింద చెల్లించాల్సిన సొమ్ములు చెల్లించవలసి వచ్చినందున మరియు [డిపాజిట్ ] రసీదు కింద చెల్లించాల్సిన సొమ్ములు డిమాండ్‌పై తిరిగి చెల్లించబడతాయని ఎటువంటి ఒప్పందం రుజువు కానందున దావా కాలపరిమితి లో లేననదున నిషేధించబడింది .

ఇంకా చెప్పాలంటే , ఆ పరిమితి ఆరోపించిన రసీదుల ద్వారా పెంచ [సేవ్]చేయబడలేదు.

డైరెక్టర్ల బోర్డ్ యొక్క తీర్మానం ఏమిఅనగా అప్పీలుదారు తన బాకీ యొక్క పరిష్కారాన్ని ప్రతిపాదించి, అప్పీలుదారు ఆమోదించినట్లయితే, దానిని వాటాదారుల సాధారణ సమావేశానికి ముందు ఉంచబడుతుంది. తీర్మానం అప్పీలుదారుకు ప్రతివాది యొక్క గత బాధ్యతను మాత్రమే సూచిస్తుంది మరియు దానిని సందేహాస్పద జమ [డిపాజిట్] రసీదు కింద ప్రతివాది యొక్క బాధ్యత యొక్క రసీదుగా పరిగణింప జాలదు .

ఈ కేసులో దాఖలు చేసిన రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుండి పొందిన 1940-41 ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్] ప్రతి [ కాపీ]ని రుజువు చేయడానికి ఎటువంటి సాక్ష్యం జోడించబడలేదు అని ఈ కాపీ అనుమతించబడదు అని ఉన్నత న్యాయస్థానం [హైకోర్టు] తప్పుగా తిరస్కరించింది.

కమర్షియల్ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ యాక్ట్ యొక్క 3(బి) సెక్షన్ కింద న్యాయస్థానం ఆస్తి అప్పుల పట్టి [ బ్యాలెన్స్ షీట్] సముచిత అధికారం ద్వారా లేదా దానిలో ఉన్న అంశంలు [స్టేట్‌మెంట్‌లు] క్రమబద్ధంగా రూపొందించబడినవని అంచనా వేయవచ్చు. అట్టి అంచనా [ఊహ] తప్పనిసరి కాదు కానీ కోర్టు విచక్షణతో కూడుకున్నది. ఈ సందర్భంలో, కంపెనీలో వర్గాలు ఉన్నందున మరియు బ్యాలెన్స్ షీట్ ఆమోదించబడిన సమావేశం యొక్క క్రమబద్ధత వివాదాస్పదంగా ఉన్న సందర్భంలో , హైకోర్టు అంచనాను [ఊహను] పరిగణించకపోవడాన్ని ఖచ్చితంగా సమర్థిస్తుంది . పర్యవసానంగా, బ్యాలెన్స్ షీట్‌లోని అక్నాలెడ్జ్‌మెంట్ అప్పీలుదారుకు ప్రయోజనం కలిగించలేదు.

**సివిల్ అప్పీల్ అధికార పరిధి:**సివిల్ అప్పీల్ నెం.77/1954.

అకోలా లోని రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు లోని 1944 సంవత్సరపు సివిల్ దావా నంబర్ 7-B లో 31 జూలై 1945 న తీర్పు మరియు డిక్రీ నుండి , అప్పీల్ చేయడంద్వారా ఆగస్టు 25, 1949 నాటి నాగ్‌పూర్ హైకోర్టు మొదటి అప్పీల్ నం. 91లో 1945 సవత్సరపు తీర్పు మరియు డిక్రీ నుండి ఉత్పన్నమయిన అప్పీలు.

అప్పీలుదారు కోసం సిబి అగర్వాలా మరియు రత్నపర్కి ఎజి.

ప్రతివాది కోసం వేదవ్యాస మరియు గణపత్ రాయ్.

1958. ఫిబ్రవరి 18 న కోర్టు తీర్పును వెలువరించినది

***గౌరవ న్యాయమూర్తి భగవతి , --*** ఈ అప్పీల్ సివిల్ ప్రొసీజర్ కోడ్ ( 1908 చట్టం 5) యొక్క సెక్షన్ . 110 తో 109(a) జోడించి చదివిన ఇచ్చే సర్టిఫికేట్‌తో అప్పీలుదారు యొక్క అప్పీల్‌ను కొట్టివేస్తూ అతని దావాను కొట్టివేసినట్లు అకోలాలోని రెండవ అదనపు జిల్లా జడ్జి తీర్పును నిర్ధారిస్తూ నాగ్‌పూర్ హైకోర్టు జారీ చేసిన తీర్పు మరియు డిక్రీకి వ్యతిరేకంగా అప్పీలు కాబడినది.

అకోలాలోని మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టులో 1944 లో సివిల్ దావా నం. 2-B---7——బి దావా దాఖలు చేసిన వాదియే , ఈ అప్పీలుదారు . ప్రతివాది, 1882 నాటి భారతీయ కంపెనీల చట్టం కింద విలీనం చేయబడిన ఒక పరిమిత కంపెనీ , ఇది జిన్నింగ్ మరియు ప్రెస్సింగ్ ఫ్యాక్టరీని కలిగి ఉంది. అకోలా జిల్లాలో అకోట్ లో పత్తిని జిన్నింగ్ మరియు నొక్కే వ్యాపారాన్ని నిర్వహిస్తోంది.

గత 35 ఏళ్లుగా తన వద్ద నుంచి అప్పుగా తీసుకున్న కంపెనీకి రుణదాతల్లో తాను ఒకడని అప్పీలుదారు ఆరోపించారు. అతను కంపెనీకి బ్యాంకర్‌గా పనిచేశాడని మరియు అతని నుండి తీసుకున్న మొత్తాలు కంపెనీ ఖాతా పుస్తకాలలో రెండు ఖాతాలలో నమోదు చేయబడ్డాయి , ఒకటి కరెంట్ ఖాతా లేదా "చాలు ఖాతా" అని పిలుస్తారు మరియు మరొకటి " ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా " అని వివరించబడింది. ప్రతి సంవత్సరం చివరిలో ఒక ఖాతా తయారు చేయబడుతుంది మరియు ఖాతా అడుగున ఉన్న మొత్తాన్ని కంపెనీ బ్యాలెన్స్ షీట్‌లో నమోదు చేయబడుతుంది , ఇది కంపెనీ వార్షిక సాధారణ సమావేశంలో ఆమోదించబడింది. డిపాజిట్ రసీదులు కాలానుగుణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలో ఉన్న మొత్తాలకు కూడా పాస్ చేయబడేది మరియు జూలై 1939తో ముగిసే సంవత్సరం చివరిలో, ఈ రెండు ఖాతా ల పై కంపెనీ అతనికి చెల్లించాల్సిన మొత్తం రూ. 79,519-12-9 గా కనుగొనబడింది. అతను మే 10, 1941 మరియు మే 17, 1941 నాటి తన లేఖల ద్వారా కంపెనీ నుండి రూ. 79,519-12-9 డిమాండ్ చేయగా జనవరి 15, 1940 న, కంపెనీ ఈ మొత్తానికి అనుకూలంగా డిపాజిట్ రసీదుని ఆమోదించింది. కంపెనీ చెప్పిన మొత్తాన్ని చెల్లించడంలో నిర్లక్ష్యంచేసి విఫలమైనందున అతను జూన్ 16,1944న కంపెనీకి వ్యతిరేకంగా రూ. 1,03,988 లకు అసలు [ప్రిన్సిపాల్] కోసం రూ. 79,519-12-9 మరియు రూ. 24,468 ఆగస్టు 1, 1939 నుండి జనవరి 15, 1944 వరకు వడ్డీ నిమిత్తం దావా దాఖలు చేసేను.

అతని నుండి కంపెనీ అరువు తెచ్చుకున్న ఈ మొత్తాలన్నింటిని అతను రుణదాత అని ,కోరినప్పుడు చెల్లించవలసి ఉంటుందిఅని , మరియు అవి కంపెనీకి డిపాజిట్లు అని , అయితే కంపెనీని పెద్ద మొత్తం చెల్లించడానికి బలవంతం చేయకూడదని , కరెంట్ ఖాతాలోని బాకీలు ఎప్పటికప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాకు బదిలీ చేయబడుతున్నాయి అని అతని ఫిర్యాదు లోని వాదన. ఈ డిపాజిట్ల మొత్తాలు మే 17, 1941 నాటికి చెల్లించబడతాయి అని , కంపెనీ పై చర్యకు కారణమైన డిమాండ్‌పై మరియు దావా కాల

పరిమితి మే 17, 1944న ముగిస్తుందని , కానీ , ఆ రోజు కోర్టులు మూసివేయబడినందున , మొదటి ప్రారంభ రోజున అంటే, జూన్ 16, 1944 దావా దాఖలు చేయబడింది అని, కావున కాల పరిమితి చట్టం సెక్షన్ 4 ద్వారా కాలదోషం లేదని దావా చేయబడింది . అతను తన బాకీలను కంపెనీ ఒప్పుదల చేసినట్లుగా ఈ క్రింది వాటిపై

(ఎ) మే 20, 1941న డైరెక్టర్ల బోర్డు ఆమోదించిన తీర్మానం

(బి) అక్టోబర్ 10నాటి 1940-41, 1941-42 మరియు 1942-43 సంవత్సరాలకు కంపెనీ ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్] మరియు

(సి) కంపెనీ పుస్తకాలలో వాది యొక్క ఖాతా లో 31 జూలై 1941న లేదా ఆ కాలంలో దాని గురించి కంపెనీ యొక్క ఛైర్మన్ సంతకం చేయబడిన పద్దుపై అతను ఆధారపడ్డాడు.

జూన్ 16, 1941న కంపెనీని లిక్విడేట్ చేయడానికి కంపెనీల చట్టంలోని నిబంధన 162 దరఖాస్తు అతను చేసినందున , అయితే ఈ దరఖాస్తును కోర్టు జూన్ 16, 1944న కొట్టివేస్తూ , దావాలో క్లెయిమ్ చేసిన ందున అదే ఉపశమనం కోసం ఈ అప్లికేషన్‌ను విచారించడం సరికాదని పేర్కొంటూ, కంపెనీ రుణంను అంగీకరించనందున , కోర్టు దరఖాస్తును స్వీకరించలేకపోయింది అని , అతను ఆ కాల వ్యవధిని , అతను కాల పరిమితి చట్టం యొక్క నిబంధన 14 క్రింద అప్పీలుదారు ఈ కాల వ్యవదిని ఈ యొక్క దావా కాల పరిమితి నుండి రక్షింప బడినది అని వాదించెను.

ఈ క్లెయిమ్‌ను ప్రతివాది ప్రధానంగా కాల పరిమితి చట్టం ద్వారా దావా కాలదోషం కాబడినది అని వ్యతిరేకించారు. దిగువన ఉన్న రెండు కోర్టులు వాది వాదనను తిరస్కరించాయి. విచారణ [ట్రయల్] కోర్టు అతని దావాను కొట్టివేసింది మరియు అప్పీల్‌పై హైకోర్టు అతని అప్పీల్‌ను తిరస్కరించింది మరియు ట్రయల్ కోర్టు అతని దావాను సహేతుకంగానే కొట్టివేసినట్లు నిర్ధారించింది; అందుకే ఈ అప్పీలు.

ఈ అప్పీల్‌లో మా పరిశీలన కోసం తలెత్తే ఏకైక ప్రశ్న వాది దావా కాల దోషం ద్వారా నిరోధించబడిందా. అప్పీలుదారు , మొదటిగా, జనవరి 15, 1940న తనకు అనుకూలంగా కంపెనీ ఆమోదించిన డిపాజిట్ రసీదుపై ఆధారపడినాడు. ఈ రసీదు (ఎక్సిబిట్. పి - 1) రూ. 79,519-12-9 ఆగష్టు 1, 1939 నుండి జూలై 31, 1940 వరకు 12 నెలల పాటు చెల్లించబడింది మరియు దాని అడుగులో ఉన్న మొత్తం జూలై 31, 1940లోపున ప్రతివాది అతనికి చెల్లించవలసి ఉంది. అయితే అప్పీలుదారు దానిని పొడిగించాలని కోరాడు. మే 17, 1941 వరకు కాల పరిమితి వ్యవధి ప్రారంభం, ఆ డిపాజిట్ రసీదు యొక్క డబ్బులను డిమాండ్ మేరకు అతనికి చెల్లించవలసి ఉంటుంది అని , అతను

అలాంటి డిమాండ్ చేశాడు. మే 17, 1941 కాల పరిమితి కాలాన్ని ప్రారంభించే తేదీ. ఈ పక్షంలో ఎటువంటి స్పష్టమైన ఒప్పందాన్ని అతను రుజువు చేయలేకపోయాడు లేదా 25 సంవత్సరాల పాటు పార్టీల మధ్య లావాదేవీలు కొనసాగిన కాలంలో అతనికి మరియు కంపెనీకి మధ్య జరిగిన లావాదేవీల తీరు [కోర్సు] నుండి ఒక ఒప్పందాన్ని సూచించలేము. వాస్తవానికి, అటువంటి ఒప్పందం, వ్యక్తపరచుట [ఎక్స్‌ప్రెస్] జరగలేదు. డిపాజిట్ రసీదు యొక్క నిబంధనలు ప్రతికూలంగా ఉండి , ఇది ఆగస్టు 1, 1939 నుండి 12 నెలల పాటు కంపెనీకి డిపాజిట్‌గా డబ్బులను స్వీకరించినట్లు పేర్కొనడమే కాకుండా , జూలై 31, 1940, రివర్స్ నోట్‌లో గడువు తేదీతో వడ్డీ నిలిపివేయబడుతుంది అని ఉంది. డిపాజిట్ రసీదు వెనుకన చెల్లించాల్సిన మొత్తం బకాయిగా మారిందని మరియు దానిలో పేర్కొన్న గడువు తేదీకి చెల్లించాల్సి ఉంటుందని మరియు దీని తరపున డిమాండ్ చేసిన తర్వాత ఏ సమయంలోనైనా చెల్లించాల్సిన మొత్తం గురించి ఎటువంటి ప్రశ్న లేదని నిర్ధారించడానికి ఇది సరిపోతుంది. రుణదాత పార్టీల మధ్య లావాదేవీల ప్రక్రియ కూడా అటువంటి ఒప్పందాన్ని ప్రతికూలంగా చేసింది , ఎందుకంటే అటువంటి డిపాజిట్ రసీదులను కంపెనీ తనకు అనుకూలంగా ఎప్పటికప్పుడు ఆమోదించినట్లు రికార్డు నుండి కనిపిస్తుంది , అలాంటి ప్రతి రసీదులు అదే నిబంధనలలో నిర్ణీత వ్యవధిలో ఉంటాయి. సందేహాస్పద డిపాజిట్ రసీదు మరియు రివర్స్‌లో ఒకే రకమైన నోట్లను కలిగి ఉన్న రసీదులు గడువు తేదీలో వడ్డీని నిలిపివేస్తాయి. దిగువన ఉన్న రెండు న్యాయస్థానాలు అప్పీలుదారు ప్రతిపాదించిన రకమైన ఒప్పందమేమీ లేదని నిర్ధారణకు రావడం సరైనదేనని , సందేహాస్పద డిపాజిట్ రసీదు అడుగున చెల్లించాల్సిన డబ్బు డిమాండ్‌పై తిరిగి చెల్లించబడుతుందని మరియు దాని అడుగున చెల్లించాల్సిన డబ్బులను తిరిగి చెల్లించాలని జూలై 31, 1940న కంపెనీ అతనికి బకాయిగా అడిగిన తక్షణం చెల్లించవలసి ఉంది అని ఉంది.

తదుపరి ప్రశ్న ఏమిటంటే , జూలై 31, 1943న ఏర్పాటు చేసిన కాల పరిమితి బార్‌ను నివారించడం కోసం దావాలో పేర్కొన్న పరిస్థితుల కారణంగా సేవ్ చేయబడిందా. అదే , అప్పీలుదారు అభ్యర్థించిన మూడు రుణ ఒప్పందాలలో మూడవది విచారణ సమయంలో అతను విడిచిపెట్టాడు మరియు నొక్కివక్కాణించినవి రెండు రసీదులు మాత్రమే

(ఎ) మే 20, 194న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదించిన తీర్మానం, మరియు

(బి) అక్టోబర్ 10, 1941 నాటి 1940-41 సంవత్సరానికి సంబంధించిన కంపెనీ ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్]. 1941- 42, 1942-43 సంవత్సరాలలోని కంపెనీ ఆస్తి అప్పుల పట్టిల [బ్యాలెన్స్ షీట్ల]ను నిరూపించడానికి అతను ఎటువంటి ప్రయత్నం చేయలేదని గమనించవచ్చు.

ది డిసెంబర్ 22,1936న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో కంపెనీ డైరెక్టర్లలో ఒకరైన పాండురంగ్ నర్సాజీ హడోలే అప్పీలుదారు క్లెయిమ్ యొక్క ప్రతిపాదిత పరిష్కారానికి సూచన చేసిందిఏమనగా జూలై 1936 చివరి నాటికి కనుగొనబడిన రూ. 67,939/- లను చెల్లించాలని ది డిసెంబర్ 22,1936న డైరెక్టర్ల బోర్డు ద్వారా తీర్మానం చేయబడినది అని అటుల చేయాలని , కానీ మే 20, 1941న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదించిన తీర్మానానికి అప్పీలుదారు ఆమోదించలేదు. ఆ తీర్మానంను అప్పీలుదారునికి మళ్లీ కంపెనీ తెలియజేయమని , అప్పుడు అయినా అతను ప్రతిపాదిత సెటిల్‌మెంట్ నిబంధనలకు కట్టుబడి ఉండటానికి సిద్ధంగా ఉంటే , అతని నుండి అంగీకార సమాధానం వస్తే కంపెనీ యొక్క అందరు వాటాదారుల సాధారణ సమావేశం ముందు ఉంచబడుతుంది.

నిశ్చయాత్మకంగా డైరెక్టర్ల బోర్డు యొక్క ఈ తీర్మానం , వివాదం లోని జమ [డిపాజిట్] రసీదు యొక్క అడుగున కంపెనీ తనకు చెల్లించాల్సిన రుణానికి సంబంధించి బాకీకి సంబంధించిన అంగీకారమని అప్పీలుదారు ఆరోపించాడు. అటువంటిదాన్ని అంగీకారంగా అది ఎలా వ్యకీకరించబడుతుందో మనం చూడలేము. తీర్మానం లోని విషయాలు అప్పీలుదారుకు కంపెనీ యొక్క గత బాధ్యతను మాత్రమే సూచిస్తుంది గాని 1940 జనవరి 15 నాటి డిపాజిట్ రసీదు అడుగున ఉన్నట్లుగా అతనికి కంపెనీ చెల్లించవలసిన బాకీ సూచించినట్లుగా ఏదీ అర్థం చేసుకోలేము. మే 30, 1935; అక్టోబరు 18, 1936, మరియు 1938 నవంబర్ 30న ఒక్కొక్కటి రూ. 47,500/- లకు అప్పీలుదారుకు అనుకూలంగా కంపెనీ జారీ చేసిన డిపాజిట్ రసీదులపై మా దృష్టిని తీస్కువెళ్ళారు . అయితే ఈ రూ. 47,500, రసీదుల మధ్య రూ. 79,519-12-9, డిపాజిట్ రసీదుల మధ్య ఏరూపం లో చూసిన ఎలాంటి సంబంధం [కనెక్షన్] ఏర్పాటు చేయలేదు. మే 20, 1941 నాటి డైరెక్టర్ల బోర్డు యొక్క ఈ తీర్మానం, అప్పీలుదారు తన రుణానికి సంబంధించిన రసీదుగా పరిగణనలోకి రాలేకపోయింది.

అక్టోబర్ 10, 1941 నాటి 1940-41 సంవత్సరానికి సంబంధించిన కంపెనీ ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్]కు సంబంధించి , అప్పీలుదారు 1940-41 ఆస్తి అప్పుల [బ్యాలెన్స్ షీట్] దాఖలు చేయడానికి విచారణ [ట్రయల్] కోర్టు ముందు దరఖాస్తు చేసినప్పటికీ , ది ఏప్రిల్ 28, 1945న, అతను దానిని నిరూపించడానికి మౌఖిక ఆధారాలను జోడించదలచుకోలేదని స్పష్టంగా చెప్పాడు. అయితే , తదుపరి అతను అదే దాఖలు చేయడానికి అనుమతించబడ్డాడు. కానీ బ్యాలెన్స్‌షీట్ తనంతట తానుగా నిరూపించుకోలేదని, అందువల్ల కంపెనీల రిజిస్ట్రార్ నుండి కాపీని ఫైల్ చేయడానికి అనుమతి కోసం జూలై 11, 1945న అతను మరొక దరఖాస్తు చేసాడు. మరియు ఇది నిరూపించబడిందని వాదించాడు. అయితే చాలా ఆలస్యంగా దాఖలు చేసినందున ఈ ఆస్తి అప్పుల పత్రాన్ని విచారణ [ట్రయల్] కోర్టు తిరస్కరించింది. ఈ అప్పీల్ హైకోర్టులో విచారణకు వచ్చినప్పుడు , రిజిస్ట్రార్ కార్యాలయం నుండి

సమర్పించిన ఆస్తి అప్పుల కాపీని సాక్ష్యాధారంగా అంగీకరించవచ్చని అప్పీలుదారు తరపున వాదించారు. అయితే సాక్ష్యాదార చట్టం [ఎవిడెన్స్ యాక్ట్] యొక్క 65 మరియు 74(2) ఆ సాక్ష్యాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకోనని తిరస్కరించింది . కొన్ని వాణిజ్య పత్రాలకు సంబంధించి సాక్ష్యాల చట్టాన్ని సవరించిన కమర్షియల్ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ యాక్ట్ (30 ఆఫ్ 1939) పై హైకోర్టు దృష్టిని స్పష్టంగా తీసుకురాలేదు. ఆ చట్టంలోని సెక్షన్ 3 " భారత సాక్ష్యాధారాల చట్టం 1872 ప్రయోజనాల కోసం" అని చట్టం చేస్తుంది , మరియు దానిలో ఏదైనా ఉన్నప్పటికీ, ఒక న్యాయస్థానం:

(ఎ)........................................ ..........

(బి) పార్ట్ II లో చేర్చబడిన పత్రాలకు సంబంధించి, ఆ చట్టం యొక్క అర్థంలో భావించవచ్చు:--

షెడ్యూల్‌లోని పార్ట్ I లేదా పార్ట్ IIలో చేర్చబడిన ఏదైనా పత్రం , సందర్భానుసారంగా, మరియు తగిన అధికారం ద్వారా లేదా దాని క్రింద సక్రమంగా తయారు చేయబడినది , ఆ విధంగా తయారు చేయబడింది మరియు అందులో ఉన్న ప్రకటనలు ఖచ్చితమైనవి అని . "

షెడ్యూల్‌లోని II వ భాగంలోని ఐటెమ్ నంబర్ 21 ప్రస్తావనలు:-

" ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్] , లాభ మరియు నష్టాల ఖాతా , ఒక కంపెనీ యొక్క ఆడిట్ నివేదిక భారతీయ కంపెనీల చట్టం , 1913 మరియు దాని క్రింద రూపొందించిన నియమాల క్రింద పేర్కొన్న రిజిస్ట్రార్‌కు దాఖలు చేయబడి, వారి ద్వారా ధృవీకరించబడిన కాపీ",

ఈ సవరణ ను ఉన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకు వచ్చి ఉండినట్లైన , రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయం నుండి అప్పీలుదారు పొందిన బ్యాలెన్స్ షీట్ కాపీని అది తిరస్కరించి ఉండేది కాదని మేము ఖచ్చితంగా అనుకుంటున్నాము. మేము దానిని సాక్ష్యంగా ప్రవేశ పెట్టుటకు అర్హమైనదని, మరియు మేము దీనిని సాక్ష్యముగా అంగీకరిస్తున్నాము.

డైరెక్టర్లు సంతకం చేసిన ఆ ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్ ]లో కంపెనీ అప్పీలుదారుకు రూ. రూ. 67,939 ఫిక్స్‌డ్ డిపాజిట్ ద్వారా ఈయవలసిఉన్నది అన్నందున అది కాల పరిమితిని ఆదా చేయడానికి సరిపోతుంది అని అప్పీలుదారు వాదన. కాబట్టి వాణిజ్య పత్రాల సాక్ష్యం చట్టం ( 1939 సంవత్సరపు 30 వ చట్టం యొక్క నిబంధన 3(బి) ప్రకారం సముచితమైన అధికారం ద్వారా లేదా దాని క్రింద ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్ ]లో ఉన్న ప్రకటన యొక్క ఖచ్చితత్వానికి సంబంధించి ఏదైనా ఊహను లేవనెత్తవచ్చా అనే ప్రశ్న తలెత్తుతుంది.

వాణిజ్య పత్రాల సాక్ష్యం చట్టం ( 30 ఆఫ్ 1939) యొక్క 3(బి) విషయంలో వలె ఈ ఊహ తప్పనిసరి అది కోర్టు విచక్షణతో కూడుకున్నది అని గమనించాలి . ఇక్కడ అప్పీలుదారు మార్గంలో ఉన్న కష్టం ఎమిట ంటే కంపెనీలో సంబంధిత సమయంలో లేదా దాని గురించి వర్గాలు ఉన్నాయని మేము కనుగొన్నాము. ఏప్రిల్ 27, 1941న డైరెక్టర్ల సమావేశం నిర్వహించి, అప్పీలుదారు చైర్మన్ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించి , అతని స్థానంలో మరొకరిని నియమించారు. మే 17, 1941న రెండవ సమావేశాన్ని పిలిచారు , కానీ కోరం లేకపోవడంతో దానిని వాయిదా వేయవలసి వచ్చింది. వాయిదా వేసిన సమావేశం మే 20, 1941న జరిగింది, అయితే ఆ సమావేశంలో ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్] ఆమోదించబడలేదు. 1940-41 సంవత్సరానికి కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌ను ఆమోదించడం కోసం డైరెక్టర్ల బోర్డు యొక్క మరొక సమావేశం జరిగినట్లు రికార్డులో ఏమీ లేదు. బ్యాలెన్స్‌షీట్‌ను ఆమోదించడానికి నవంబర్ 16, 1941న వాటా దార్ల [షేర్‌హోల్డర్ల] సాధారణ సమావేశం నిర్వహించబడింది. ఇది కూడా కోరం లేకపోవడంతో మరుసటి రోజుకు వాయిదా వేయవలసి వచ్చింది. వాయిదా పడిన సమావేశంలో అప్పుడు హాజరైన వాటాదారులు ఖాతాలను పాస్ చేయడానికి నిరాకరించారు మరియు ఐదు వారాల తర్వాత , అంటే డిసెంబర్ 30, 1941న ప్రత్యర్థి వర్గం సమావేశమై ఖాతాలను ఆమోదించింది. కానీ ఈ సమావేశం సమావేశానికి కొనసాగింపుగా మాత్రమే ఉద్దేశించబడింది అనబడుతుంది గాని , ఇది కోరం లేకపోవడం వల్ల వాయిదా వేయబడిన వాటికి కొనసాగింపు అనుకోడానికి లేదు, ఎందుకంటే వాయిదా పడిన సమావేశాన్ని ఇరవై నాలుగు గంటలలోపు పిలవవలసి ఉంటుంది. ఇది తాజా మీటింగు ఏ గాని ముందస్తు నోటీసు వగైరాల తర్వాతదిగా భావించడం లేదు. ఈ క్రింది పరిస్థితులలో, ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్ షీట్] సక్రమంగా ఆమోదించబడ్డదని కోరడం సాధ్యం కాదు.

హైకోర్టు దృష్టికి తీసుకెళ్లిన నిబంధన [ రూలు] 3 (బి) కమర్షియల్ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ యాక్ట్ , (1939 యొక్క 30 వ చట్టం ) ప్రకారం, సముచితమైన అధికారం ద్వారా లేదా దాని క్రింద సక్రమంగా తయారు చేయబడిన ఆస్తి అప్పుల పట్టి [బ్యాలెన్స్-షీట్] అందులో ఉన్న ప్రకటన యొక్క ఖచ్చితత్వం సంబంధించి ఊహను పెంచడం ద్వారా ఇది పూర్తిగా సమర్థించబడదు. అందువల్ల , ఈ ఆరోపించిన అంగీకారం కూడా అప్పీలుదారుకు ఎటువంటి ప్రయోజనాన్ని కలిగించదని మేము అభిప్రాయపడుతున్నాము.

భారతీయ కాల పరిమితి చట్టంలోని 14 వ నిబంధన పై అప్పీలుదారు ద్వారా ఆధారపడాలని కోరిననూ, దివాలా [లిక్విడేషన్] ప్రొసీడింగ్‌లు దిగువ కోర్టులలో దాఖలు చేయలేదని మరియు ఆ నిబంధన యొక్క అవసరాలను తృప్తిపరచినట్లు క్రింది కొర్టు లో ఏమి చూపించ లేదని పేర్కొనవచ్చు.

దీని వలన హైకోర్టు ఈ పక్షాన చేసిన ముగింపు ఏ విధంగానైనా తప్పు అని భావించేలా చేస్తుందని అప్పీలుదారు తరపున ఎలాంటి సమర్ధవంతమైన వాదనలు మా ముందుంచబడలేదు, దీని వలన హైకోర్టు ఈ పక్షాన చేసిన ముగింపు ఏ విధంగానైనా తప్పు అని భావించలేము .

పైన పేర్కొన్న అన్ని కారణాలపై , అప్పీలుదారు యొక్క దావా స్పష్టంగా కాలదోషం తో కాలపరిమితి దాటినందున కొట్టివేయబడిందని మరియు విచారణ [ట్రయల్] కోర్టు అతని దావాను కొట్టివేయడంతోపాటు హైకోర్టు అతని అప్పీల్‌ను కొట్టివేయడం కూడా సరైనదని మేము నిర్ధారణకు వచ్చాము.

కాబట్టి ఈ అప్పీల్ ఖర్చులతో కొట్టివేయబడుతుంది.

అప్పీల్ కొట్టివేయబడింది.

———